


మంగళవారం 13 జనవరి 2026    పేజీలు : 10

## రోడ్డు భద్రత.. ప్రతి ఒక్కరి బాధ్యత

నిబంధనలు పాటిస్తేనే సురక్షిత ప్రయాణం

నర్సాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ .. జాన్ రెడ్డి



5

# వయోవృద్ధుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది

▶ సీఎం రేవంత్ రెడ్డి

## వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ను వర్చువల్ గా ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి

**సంగారెడ్డి, జనవరి 12 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**
దేశంలో ఎక్కడా లేనివిధంగా వయోవృద్ధుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కుటుంబంలా అండగా నిలిచి మానసిక ఉత్సాహాన్ని అందించే లక్ష్యంతో ప్రణామ్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం హైదరాబాద్ నుండి వర్చువల్ విధానంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేసిన వయోవృద్ధుల డే కేర్ సెంటర్లను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లాలో పట్టణంలోని మహిళా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌ను సీఎం వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని మహిళా ప్రాంగణంలోని డే కేర్ సెంటర్ నుండి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, స్థానిక శాసనసభ్యులు చింతా ప్రభాకర్, టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి తో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం డే కేర్ సెంటర్లను ప్రారంభించిందని తెలిపారు. వృద్ధులు మానసికంగా ఉల్లాసంగా, ఆరోగ్యంగా గడపడానికి ఈ కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. సంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేసిన డే కేర్ సెంటర్‌ను జిల్లా సంక్షేమ అధికారి,మహిళా,శిశు, దివ్యాంగుల,వయోవృద్ధుల శాఖ మరియు



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ డే కేర్ సెంటర్ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రభుత్వ పని దినాల్లో పనిచేస్తుందని తెలిపారు. వయోవృద్ధుల విజ్ఞానం, వినోదం కోసం లైబ్రరీ, టీవీ సదుపాయాలు కల్పించినట్లు పేర్కొన్నారు. మానసిక ఉల్లాసం కోసం క్యారం, చెస్, టేబుల్ టెన్నిస్ వంటి ఇండోర్ గేమ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వయోవృద్ధుల ఆరోగ్య పరిరక్షణకు ప్రముఖ వైద్యులచే ఆరోగ్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా డే కేర్ సెంటర్‌లో ప్రతిరోజూ ఉచితంగా టీ, స్నాక్స్ అందించడం జరుగుతుందని



వెల్లడించారు. కేంద్రంలో ఇంకా ఏవైనా అవసరాలు ఉంటే వృద్ధులు తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వయోవృద్ధుల కోసం ఇంత మంచి సదుపాయాన్ని కల్పించడం వారి పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని, తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. జిల్లాలోని వయోవృద్ధులందరూ ఈ డే కేర్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు, జిల్లా మహిళా సంక్షేమ అధికారి లలిత కుమారి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా సెక్రెటరీ వనజా రెడ్డి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్, సిడిపిఓ, వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా నవకుండాత్మక సుదర్శన నర్సింహయయా గం,,,,

- పురాతన నరసింహ గుట్ట పరిసరాలలో ఆధ్యాత్మిక కార్యక్రమం....
- వందలాది దంపతుల జంటలతో యాగం నిర్వహణ...
- పరిసరాల ప్రాంతాలలో ధ్వనించిన నరసింహ మంత్ర ప్రతిధ్వని....
- వేలాది మందికి అన్నసమర్పణ...
- యాగ కార్యక్రమానికి హాజరైన మైనంపల్లి హనుమంతరావు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు

**ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి మెదక్ జిల్లా జనవరి 12:** రామాయంపేట పట్టణంలో శతాబ్దాల క్రితం స్వయంభు వెలసిన నరసింహ స్వామి గుట్టపై భక్తుల పూజలు అందుకుంటున్నాడు, స్వామివారి గుహ గుడిని స్థానిక మాజీ కౌన్సిలర్ గజవాడ నాగరాజు పునరుద్ధరణ కార్యక్రమాలు చేపట్టి





గర్భగుడికి రంగుల చిత్రీకరణతో పాటు పాత రాతిమెట్లను మార్చి నూతనంగా నిర్మించి గుడి ఆవరణ ప్రాంతంలో నవ కుండాత్మక సుదర్శన నరసింహ యాగమును సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమం కోసం పెద్ద ఎత్తున చల్వ పందిరి వేసి 9 యాగ కుండాలను కట్టించి స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని పూలతో అలంకరించి అనుస్థానం

## వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి..

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..**



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;

పెద్ద శంకరంపేట మండలంలో రైతు వేదికలో ప్రజావాణి కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ ముందుగా స్వామి వివేకానంద జయంతి సందర్భంగా యువజన ఉత్సవ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన బోధనలు, దార్శనికతను స్ఫూర్తిని నింపుకోవాలని తెలిపారు. విద్యార్థి దశ నుండి క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా యువతీ యువకుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెరుగుతాయని కలెక్టర్ అన్నారు. జాతీయ సమైక్యత, మత సామరస్యం, సోదరభావం వంటి వివేకానం దుడి ఆశయాలను యువతలో ప్రచారం చేయాలన్నారు. యువతలోని ప్రతిభను వెలికితీసి, వారిలో మానవత్వానికి సేవ చేయాలనే స్ఫూర్తిని నింపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో, షాకీర్ మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకం లబ్ధిదారులకు మాఫీ పత్రాల పంపిణీ

**- మండల సర్పంచ్ పురం అధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్**



కౌడిపల్లి, జనవరి 12 (ప్రజా జ్యోతి):

కౌడిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ భవనంలో ఇందిరమ్మ గృహజ్యోతి పథకం కింద లబ్ధిదారులకు మాఫీ పత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు గృహజ్యోతి మాఫీ పత్రాలను తన చేతుల మీదుగా అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం ద్వారా పేద మరియు మధ్య తరగతి కుటుంబాలకు విద్యుత్ భారం తగ్గి ఆర్థిక ఊరట కలుగుతుందని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మురళి నాయక్, మక్బూల్, లక్ష్మీ, శరత్ కుమార్, ప్రశాంత్ ఎలక్ట్రికల్ ఏఈ యాదగిరి తమ్మిశెట్టి వెంకటేశ్వరరావు బచ్చలి నాగరాజ్ కిషోర్ గౌడ్ వడ్ల శీను పవన్ జాక్విభయ్ కారోబార్ ఎల్లం గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆదరణ పొందుతున్న ప్రజా జ్యోతి క్యాలెండర్ ఆవిష్కరణ

**- ప్రజా జ్యోతి అంటే ఎన్నో విశ్లేష కథనాలతో ప్రజల ఆదరణ పొందుతున్న పత్రిక మనోహరాబాద్ మండలంలోని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రతిక్షణం నిరీక్షణగా ప్రజల కోసం పనిచేస్తున్న ప్రజా జ్యోతి పత్రికకు శుభ అభినందనలు**

**- చెట్ల గౌరారం గ్రామ సర్పంచ్ దివ్య శ్రీహరి గౌడ్**



మనోహరాబాద్, జనవరి 11( ప్రజా జ్యోతి)

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని చెట్ల గౌరారం, గ్రామ సర్పంచ్ దివ్య శ్రీహరి గౌడ్, సోమవారం ప్రజా జ్యోతి క్యాలెండర్ ను ఆవిష్కరిస్తూ పత్రికను కొనియాడారు. ప్రజల్లో ఆదరణ పొందుతూ ఎన్నో విశ్లేషణలు అందిస్తూ ప్రజలకు ఎన్నో తెలియని వార్తలు చేరవేస్తున్న తెలుగు దినపత్రిక ప్రజా జ్యోతి అని ఇలాంటి పత్రిక ప్రజల్లో ముందు ముందు ఉండి పనిచేయాలని సర్పంచ్ దివ్య శ్రీహరి గౌడ్ అన్నారు. ప్రజలకు సంబంధించిన కథనాలతో పాటు పరిశ్రమలపై కార్మికులపై కర్షకులపై విశ్లేషిస్తూ ప్రజల్లో స్వేచ్ఛ తీసుకొస్తున్న ఏకైక దమ్మున్న పత్రిక ప్రజా దివ్య శ్రీహరి గౌడ్ ప్రజల తో తెలిపారు. ప్రజా జ్యోతి క్యాలండర్ ఆవిష్కరణలో పాల్గొన్నవారు గ్రామ ఉపసర్పంచ్ రావలి రవీందర్ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు కలిసి ప్రజా జ్యోతి క్యాలెండర్ ఆవిష్కరించారు.

# పెద్ద శంకరంపేట లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం

**- 86 దరఖాస్తులు స్వీకరణ..**

**- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...**

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి :

పెద్ద శంకరంపేట్ మండలంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం సోమవారం కలెక్టర్ ఆధ్వర్యంలో 86 దరఖాస్తులు కలెక్టర్ రాహుల్ రాజ్ స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికగా ప్రజల చెంతకే ప్రజావాణి, కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం పెద్ద శంకరంపేట మండలంలో రైతు వేదికలో జరిగిన



ప్రజావాణి కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మండలంలో వివిధ సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తులను స్వీకరించి పరిష్కారానికై మండల స్థాయి అధికారులకు పంపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల దూరాభారాలను తగ్గించి, ఎక్కడ సమస్యను అక్కడే పరిష్కారం చేయాలనే ఉద్దేశంతో మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే పటోళ్ల సంజీవరెడ్డి ప్రజావాణికి హాజరై శంకరంపేట మండలంలో వివిధ సమస్యలపై ప్రజావాణిలో కలెక్టర్కు విన్నవించడం జరిగింది. పెద్ద శంకరంపేట మండలంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన లభించినట్లు చెప్పారు. ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో షాకీర్, మండల అధికారులు పెద్ద శంకరంపేట్ మండలంలోని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తిదాయకుడు స్వామి వివేకానందుడు






**-మత్తు పదార్థాలకు దూరంగా యువత ఆరోగ్యకర జీవనశైలితో దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలి**

**- అదనపు కలెక్టర్ పాండు**

సంగారెడ్డి, జనవరి 12, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :

యువతలో దేశభక్తి, ఆత్మవిశ్వాసం, సేవాభావం పెంపొందించడంలో స్వామి వివేకానందుడి బోధనలు ఎంతో ప్రేరణనిస్తాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు అన్నారు. ఈ సందర్భంగా కొత్త బస్టాండ్ సమీపంలోని స్వామి వివేకానంద విగ్రహానికి అదనపు కలెక్టర్ పాండు పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వామి వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా నిర్వహించడం ద్వారా యువతలో చైతన్యం, బాధ్యతాభావం పెంపొందించాలనే ఉద్దేశం ఉందన్నారు. వివేకానందుడు యువతను లక్ష్యంగా చేసుకుని చెప్పిన సందేశాలు నేటి సమాజానికి మరింత ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు సేవ చేయడంలో నైతిక విలువలు, బాధ్యతా భావంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ పాండు సూచించారు .కష్టపడి పనిచేయడం, క్రమశిక్షణ, నైతిక విలువలతో ముందుకు సాగితేనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన సూచించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, శారీరక, మానసిక దృఢత్వంతో దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమ అధికారి అఖిలేష్ రెడ్డి, జిల్లా అధికారులు, కలెక్టరెట్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

**- వైద్యులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి**

**- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**సంగారెడ్డి, జనవరి 12 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :**

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, నర్సులు, వైద్య సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటిస్తూ అన్ని వేళల అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా ఆసుపత్రి నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో మెడికల్ కాలేజీ, సంగారెడ్డి, జోగిపేట నర్సింగ్ కళాశాలలు, టీ–హబ్, , జోగిపేటలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు, అవసరమైన వైద్య పరికరాలు (ఎక్విప్‌మెంట్) తదితర అంశాలపై సమీక్షించి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆసుపత్రుల్లో వైద్యులు, వైద్య సిబ్బంది అన్ని వేళలా అందుబాటులో ఉండి రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు. ఆసుపత్రుల్లో అవసరమైన అన్ని రకాల మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని, మందులకు ఎలాంటి కొరత తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. రోగులకు అవసరమైన మందులను బయటకు రాయొద్దని స్పష్టం చేశారు. వైద్యులు, నర్సులు, సిబ్బంది హాజరు వ్యవస్థ పారదర్శకంగా ఉండేలా ఫేస్ రికగ్నిషన్ ఆధార్ బేస్డ్ విధానంలో జీతాల చెల్లింపు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ మురళీ కృష్ణకు సూచించారు. సంగారెడ్డి నర్సింగ్ కాలేజీ భవన ప్రారంభానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు తక్షణమే పూర్తి చేయాలని టీజీఎంఐడీసీ ఈఈ రవీందర్ రెడ్డికి ఆదేశించారు. అదేవిధంగా జోగిపేటలో నిర్మాణంలో ఉన్న 150 పడకల ప్రభుత్వ ఆసుపత్రి మరియు నర్సింగ్ కళాశాల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ మురళీకృష్ణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వసంత్ రావు, టీజీఎంఐడీసీ ఈఈ రవీందర్ రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలి

**- అదనపు కలెక్టర్ మాధురి**

**సంగారెడ్డి , జనవరి 12 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు (రెవెన్యూ) కలెక్టర్ మాధురి గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్, రోడ్లుభవనాలు, విద్యాశాఖ, ఆరోగ్యశాఖ, విద్యుత్, అగ్నిమాపక, రెవెన్యూ శాఖలతో పాటు వివిధ శాఖలకు చెందిన సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దేశ గౌరవానికి ప్రతీకగా నిలిచే గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి శాఖపై ఉందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని ఆదేశించారు. చిన్నపాటి లోపాలు కూడా తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే జాతీయ పతాకావిష్కరణ, పోలీస్ పరేడ్, గౌరవ వందనం, సాంస్కృతిక కార్యక్రమాలు సమన్వయంతో సజావుగా జరిగేలా చూడాలని అధికారులకు తెలిపారు. వేదిక అలంకరణ, సౌండ్ సిస్టమ్, సీటింగ్ ఏర్పాట్లు, ప్రోటోకాల్ అమలు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తి, జాతీయ సమైక్యతను ప్రతిబింబించేలా ఉండాలని, ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా రూపొందించాలని అన్నారు. అలాగే పారిశుధ్యం, తాగునీటి సరఫరా, విద్యుత్ లైటింగ్, జనరేటర్ల ఏర్పాటు, అగ్నిమాపక భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య శిబిరాల ఏర్పాటు వంటి అంశాలపై సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అత్యవసర వైద్య పరిస్థితులకు సిద్ధంగా ఉండేందుకు వైద్య సిబ్బందిని, అంబులెన్స్‌లు



అందుబాటులో ఉంచాలని వైద్యశాఖను ఆదేశించారు . ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న పథకాల వివరాలు, అర్హతలు, లబ్ధిదారుల ఎంపిక విధానం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా స్టాళ్లను రూపొందించాలని అదనపు కలెక్టర్ మాధురి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ అధికారి జగదీష్, డీఎస్పీ సత్య గౌడ్, ఆర్డీవో రాజేశ్, ఈడీఎస్సీ కార్పొరేషన్ రామాచారి, సోషల్ వెల్ఫేర్ అధికారి అఖిలేష్ రెడ్డి, జడ్పీ డిప్యూటీ సీఈవో పద్మ, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిని వసంత కుమారి తోపాటు వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## చైనా మాంజా విక్రయిస్తే చర్యలు తప్పవు

**- కొల్చారం ఎస్సై అహమ్మద్ మోహినొద్దీన్**




**కొల్చారం( ప్రజాజ్యోతి) జనవరి 12 :**

ప్రమాదాలకు కారణమవుతున్న చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని కొల్చారం ఎస్సై ఆహమ్మద్ మొహీను ద్దీన్ హెచ్చరించారు.అసలే మాంజా దారం వాడకూడదన్నారు .సంక్రాంతి పండుగను ఎలాంటి వివాదాలకు తావు లేకుండా ప్రతి ఒక్కరూ తమ కుటుంబాలతో సంతోషంగా జరుపు కోవాలన్నారు. చైనా మాంజా విక్రయించకుండా విస్తృతంగా తనిఖీలు చేయబడుతున్నట్లు తెలిపారు. మండలంలో ఎక్కడైనా చైనా మాంజా విక్రయిస్తే కొల్చారం పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని ఎస్సై తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ (ప్రజాజ్యోతి ) జనవరి 12:**

త్వరలో రాబోయే మున్సిపల్ ఎన్నికలకు మున్సిపల్ అధికారులు అందరూ సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా అధికారులు ,మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలకు అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. వార్డులు, వార్డులలో పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు, వార్డుల వారీగా ఓటర్ లిస్టులు, ఓటర్ డ్రాప్‌ను, ఆరోలు ఏఆర్వోలు, మున్సిపల్ ఎన్నికల సిబ్బంది అంతా ముందస్తుగా సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ వారీగా మున్సిపల్ కమిషనర్లను ఎన్నికల ఏర్పట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## టికెట్ పై ఉన్న నెంబర్ కు వస్తున్న బస్సులకు సంబంధం లేనీ కర్ణాటక బస్సులు

- వీటిపై చర్యలు తీసుకోవాలి ఎంవీఐ కి డివైఎఫ్ ఐ వినతి
- డివైఎఫ్ ఐ జహీరాబాద్ పట్టణ కమిటీ కార్యదర్శి జె శ్రీకాంత్



జహీరాబాద్, జనవరి 12( ప్రజా జ్యోతి న్యూస్ )

జహీరాబాద్ గుండా వెళ్ళే కర్ణాటక బస్సులు ప్యాసింజర్ కు ఇస్తున్న టికెట్ టికెట్ పై ఉన్న బస్సు నెంబరుకు బస్సు పై ఉన్న నెంబర్కు సంబంధం లేకుండా బస్సులు నడపడం సరైనది కాదని దీంతో ఏదైనా ప్రమాదవశాత్తు ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ఇలాంటి బస్సులు నడుపుతున్న కర్ణాటక బస్సులపై చర్యలు తీసుకోవాలని ప్రతి బస్సు ను చెకప్ చేయాలని ఇలాంటి బస్సులు వస్తున్న వాటిని వెంటనే సీజ్ చేయాలని డివైఎఫ్ఐ జహీరాబాద్ పట్టణ కార్యదర్శి శ్రీకాంత్, డివైఎఫ్ఐ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు తిరుపతి డిమాండ్ చేశారు. సోమవారం ఈ విషయంపై ఏంవిఐ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ వాస్తవంగా వస్తున్న బస్సుల నెంబర్, టికెట్ పై ఉన్న నంబర్ లకు తేడాగా ఉన్నాయని ఇదేమని ప్రశ్నిస్తే మా అధికారు లతో మాట్లాడాలి తప్ప మేమేమి చేయలేము ఉద్యోగులము అని కండక్టర్ డ్రైవర్లు సమాధానం చెబుతున్నారని, ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించగా మాకేం తెలువదనడం కూడా సరైనది కాదని తక్షణమే అక్కడి ఆర్టీసి అధికారులపై చర్యలు తీసుకోవాలి, అలాంటి బస్సులు ఆపేందుకు చెక్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు జోనా నరేష్, సంగమేశ్వర, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.ఎ

## ప్రజల కోసమే ప్రజావాణి కార్యక్రమం



వెల్దుర్తి ప్రజాజ్యోతి జనవరి 12

వెల్దుర్తి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఇంచార్జి తహసీల్దార్ శ్రీకాంత్ ఆధ్వర్యం లో ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రజలు తమ సమస్యలను నేరుగా తాసిల్దార్ కు విన్నవించుకునే అవకాశం కల్పించారు. ఇందులో భాగంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి సోమవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:00గంటల వరకు తహసీల్దార్ కార్యాల యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతు ందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో మండలానికి సంబంధించిన వివిధ శాఖల అధికారులు పాల్గొని, ప్రజల సమస్యలను స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసు కుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమా దేవి, ఆర్ఐ నర్సింగ్‌రావు మరియుకార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వరిగుంతంలో ఘనంగా వివేకానంద స్వామి జయంతి

- యువశక్తికి స్ఫూర్తి వివేకానంద
- 39 ఏళ్ల కాలంలోనే యావత్ ప్రపంచాన్ని చుట్టేసిన మేధావి స్వామి వివేకానంద

కొల్చారం (ప్రజాజ్యోతి) జనవరి 12:

స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా జనవరి 12న జరుపుకోవడం మన ఆనవాయితీ. సోమవారం కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామంలో స్వామి వివేకనంద యూత్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అరిగే రమేష్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్ మాట్లాడుతూ 39 ఏండ్ల అల్ప కాలంలోనే యావత్ ప్రపంచాన్ని తన జ్ఞానముతో ప్రభావితం





చేసిన మేధావి స్వామి వివేకనంద అని అన్నారు. జనవరి 12న ఆయన జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా జరుపు కోవడం మన ఆనవాయితీ. బ్రిటిష్ బాని సత్వంలో మగ్గిపోతున్న జాతిని మేల్కొల్పి సామాజిక అసమాన తల పై శంఖం పూరించిన ఆయన, యువతను దేశ వెన్ను ముకగా గుర్తించారు. నేటి క్లిష్ట పరిస్థితుల్లో యువతకు ఆయన చేసిన దిశా నిర్దేశం ఎంతో అవసరం మరోవైపు సామాజిక మాధ్యమాల మోజులో పడియువత అత్యధిక సమయాన్ని వృధా చేస్తుంది. ఫేస్బుక్ ఇంస్టా గ్రామ్ రీల్స్‌కు బానిసలై సృజనాత్మకత ను కోల్పోతున్నారు. వివేకనంద కోరుకున్న సమ సమాజం, వికసిత భారత్ సిద్ధించాల ంటే యువశక్తి ఉపాధి పొంది దేశాభివృద్ధిలో పాలు పంచుకోవాలని మాజీ జెడ్పిటిసి ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుల్లగళ్ల మోహన్, సెక్రెటరీ మహేష్, గౌడ సంఘం మండల ఉపాధ్యక్షులు శేఖర్ గౌడ్, కమ్మరి శేఖర్, సాయి, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అనంతరం ప్రజా ప్రతిభ క్యాలెండర్ ను ఆవిష్కరించారు.

# యువతకు స్ఫూర్తి ఆత్మవిశ్వాసం, దేశ సేవాలో ఆదర్శం స్వామి వివేకానంద

నారాయణఖేడ్ జనవరి 12 (ప్రజా జ్యోతి)

సంగారెడ్డి జిల్లా మనూర్ మండలంలోని మాయి కోడ్‌లో స్వామి వివేకానంద సేవా సమితి శివరాజు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సర్పంచ్ కర్ణం కృష్ణ, మాజీ సర్పంచ్ రేవప్ప తనయుడు శివకుమార్ మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ఆత్మవిశ్వాసం, దేశ సేవాలో ఆదర్శం స్వామి వివేకానంద అన్నారు.ప్రపంచ దేశాలు అయన సేవలు గుర్తించయాన్నారు. జనవరి 12న జాతీయ యుజన దినోత్సవాన్ని జరుపుకుంటాం అని ఈ రోజునే ఆధునిక ఆధ్యాత్మికవేత్త స్వామి వివేకానంద అన్నారు. స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవం అయన పుట్టిన రోజు జరుపు కోవడం గర్వకారణం అన్నారు. భారతదేశ యువతకు స్ఫూర్తినిచ్చే, దేశాభిమానం, ఆత్మవిశ్వాసం, సేవా భావనలను పెంపొందించే ప్రత్యేకమైన రోజు జాతీయ యువజన దినోత్సవం అన్నారు. ప్రతి సంవత్సరం జనవరి 12న ఈ రోజు ఘనంగా జరుపుకుంటాం అని, స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఈ రోజున జాతీయ యుజన దినోత్సవాన్ని



జరుపుకుంటున్నాం అన్నారు. స్వామి వివేకానంద 1863 జనవరి 12న జన్మించారని, ఆయన ఆలోచనలు, ఆదర్శాలు యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయన్నారు.

### ఎందుకు యువజన దినోత్సవం?

యువత దేశ భవిష్యత్తు, ఈరోజు ప్రతి యువతలో సంకల్పం, ధైర్యం, సృజనాత్మకతను పెంపొందించడానికి, సానుకూల ఆలోచనలకు ప్రేరణ ఇవ్వడానికి యువజన దినోత్సవం జరుపుకుంటామన్నారు. స్వామి వివేకానంద మాటల్లో చెప్పాలంటే, "యువత దేశానికి శక్తి, యువత మార్పుకు ప్రేరణ" అని స్పష్టంగా తెలియజే శారన్నారు. భారతదేశ భవిష్యత్తు దాని యువతరం వ్యక్తిత్వం, విశ్వాసం, ఆలోచనలలో ఉందని వివేకానంద స్పష్టం చేశారన్నారు. 1984లో భారత ప్రభుత్వం స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించిందన్నారు. నాటి నుంచి జనవరి 12న జాతీయ యువజన దినోత్సవం జరుపుకుంటున్నాం అన్నారు.

### స్వామి వివేకానంద స్ఫూర్తి

చికాగోలో ప్రసిద్ధ ప్రసంగం ద్వారా ప్రపంచం ముందు భారతీయతను, ఆత్మవిశ్వాసాన్ని స్వామి వివేకానంద ఇను మడింపజేశారన్నారు.యువతలో సేవా భావం, ధైర్యం, కఠోర పరిశ్రమ, ఆత్మ విశ్వాసం పెంపొందించే సందేశాలు ఇచ్చారని, ఆయన జీవితం సంకల్పం, కృషి, దేశభక్తికు నిత్యప్రేరణగా నిలుస్తుం దన్నారు. ఈ కార్యక్రమం ఉప సర్పంచ్ మల్గొండ,సంగమేశ్వర్ పాటిల్, లోఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్ణం కృష్ణ, వివేకానంద యువజన సంఘాల నాయకులు విట్టల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కుమారుడు రాజు, మాజీ ఉప సర్పంచ్ కుమారుడు చంద్రకాంత్,మాజీ విద్య కమిటీ చైర్మన్ నారాయణ,గాండ్ల సుధా, సంగన్న, విట్టల్ రెడ్డి, యం. చంద్రకాంత్ బీరప్ప, ప్రవీణ్ కుమార్, శివ,గాండ్ల కృష్ణ మూర్తి,విట్టల్ నాయక్, బస్వారాజ్ పాటిల్, ఎస్ శంకర్,శేరి రవి,శంకర్ పాల్గొన్నారు.

## ప్రియాంక గాంధీ వాద్రా జన్మదిన వేడుకలు

- మహిళా కాంగ్రెస్ కార్యాలయం, జహీరాబాద్

జహీరాబాద్, జనవరి 12( ప్రజా జ్యోతి న్యూస్ )

నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా మరియు మండల ముఖ్య మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాళ్ళతో కలిసి ప్రియాంక గాంధీ వాద్రా జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేయడం జరిగింది. దేశ రాజకీయాల్లో ధీరవనిత, నిస్వార్ధ సేవకు మారుపేరుగా నిలిచి ప్రజా శ్రేయస్సు కోసం మీరు పడుతున్న తపన, దేశ సమగ్రత కోసం తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాలు మా అందరికీ స్ఫూర్తిదాయకం. పార్లమెంట్‌లో మహిళల గొంతుకై మీరు



ప్రశ్నిస్తున్న తీరు ఎంతో అభినందనీయమైనది. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాళ్ళు మమత ఝరాసంగం, చంద్రకళ కోహీర్, స్వరూప న్యాల్కల్, మారుని బాయి మొగుడంపల్లి, చన్నుబీ జహీరాబాద్, సుజాత,ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి అనుగ్రహంతో నైమిశారణ్యం క్షేత్రంలో 1311వ చండీయాగం







**– దేవి ఉపాసకులు,సహస్ర చండీయాగ భూషణ, సహస్ర యజ్ఞ స్వరాట్ బిరుదాంకితులు సోమయాజుల రవీంద్ర శర్మ**

**తూప్రాన్ ప్రజాజ్యోతి జనవరి 12**

పవిత్ర నైమిశారణ్యం క్షేత్రంలో 1311వ చండీయాగము భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. తూప్రాన్ పట్టణానికి చెందిన బ్రహ్మశ్రీ సోమయాజుల రవీంద్ర శర్మ ఆధ్వర్యంలో ఈ మహాయాగం శాస్త్రోక్తంగా సాగింది.ఈ సందర్భంగా రవీంద్ర శర్మ గారు మాట్లాడుతూ, నైమిశారణ్యం క్షేత్రంలో ఈ చండీయాగాన్ని మూడవసారి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2010లో తొలిసారి, 2022లో రెండవ సారి, ఇప్పుడు మూడవ సారి ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించడం తమకు పరమానందకరమైన విషయమని పేర్కొన్నారు.ఇటీవల కాశీలో 2026 జనవరి 2 నుండి జనవరి 10 వరకు చండీయాగ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అనంతరం, ఈరోజు నైమిశారణ్యం క్షేత్రంలోని పవిత్ర చక్రతీర్థం వద్ద ఈ యాగాన్ని ఆచరించారు. వేద మంత్రోచ్చారణల మధ్య అమ్మవారి చండీస్వరూపానికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించడంతో ఆ ప్రాంతం భక్తిమయ వాతావరణంతో మార్మోగింది.ఈ కార్యక్రమంలో సుమారు వందమంది భక్తులు పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందారు. యాగానంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. శాస్త్ర సంప్రదాయాలను కాపాడుతూ, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించేలా నిర్వహించిన ఈ 1311వ చండీయాగము భక్తుల హృదయాల్లో విశేష స్థానం సంపాదించుకుంది. ఈ కార్యక్రమంలో పండితులు సాయిరాం శర్మతో పాటు ఇతర పండితులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**– ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క**

**– పనుల ప్రగతి పై వీ.సీ ద్వారా కలెక్టర్లతో సమీక్ష**

**సంగారెడ్డి, జనవరి 12, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**






తెలంగాణ సమాజం ప్రపంచంతో పోటీపడే విధంగా అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తయ్యేలా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క సూచించారు. సోమవారం డిప్యూటీ సీఎం, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తదితరులతో కలిసి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనుల ప్రగతి పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ ప్రావీణ్య అదనపు కలెక్టర్లు పాండు, మాధురి, రెవిన్యూ డివిజినల్ అధికారి రాజేందర్, డిఇఒ వెంకటేశ్వర్లు , టీజీ ఈ డబ్ల్యూ ఐ డి సి డిప్యూటీ ఈ ఈ రాజు,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒక్కో జిల్లా వారీగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళ నిర్మాణాల స్థితిగతుల గురించి డిప్యూటీ సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏ వేదికలైనా కూడా తెలంగాణ ప్రాంత విద్యార్థులు ప్రతిభా, పాటవాలను ప్రదర్శించి ఉజ్వల భవిష్యత్తు పొందాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళను మంజూరు చేసిందన్నారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యా బోధన, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, అన్ని రకాల మౌలిక సదుపాయాలతో ఈ విద్యా సంస్థలను ఆదర్శంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తోందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీ.సీ., మైనార్టీ అనే విభజన రేఖలను చెరిపివేస్తూ, అన్ని వర్గాల వారు ఒకే చోట నాణ్యతతో కూడిన విద్యా వసతి పొందేలా సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు అందుబాటులోకి తెస్తున్నామని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వీటి నిర్మాణాలు త్వరితగతిన జరిగేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. తక్షణమే పనులు ప్రారంభం అయ్యేలా చూడాలని, ఎక్కడైనా భూసేకరణ సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని దిశానిర్దేశం చేశారు. పనులు ప్రారంభమైన జిల్లాలలో క్రమం తప్పకుండా పనుల ప్రగతిని క్షేత్రస్థాయి సందర్శన ద్వారా పర్యవేక్షించాలన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళ నిర్మాణాలకు నిధులు సిద్ధంగా ఉన్నాయని, మైల్ స్టోన్ ప్రకారం పనులు జరుగుతూ, నిర్దేశిత గడువు లోపు పూర్తయ్యేలా మిషన్ మోడ్ లో కృషి చేయాలన్నారు.ఈ సమీకృత విద్యా సంస్థల నిర్మాణాలు నాణ్యతతో, నిర్దేశిత ప్రమాణాల మేరకు పూర్తయ్యేలా చొరవ చూపాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళ నిర్మాణాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున సకాలంలో వీటి నిర్మాణ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ఎక్కడైనా స్థల సేకరణ విషయమై ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలని, వాటిని తక్షణమే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో మూడు నియోజక వర్గాలలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరయ్యా యన్నారు. అందోల్ నియోజకవర్గంలోని పుల్కల్ మండలం బస్వాపూర్‌లో పాఠశాల పనులు కొనసాగు తున్నాయని, నారాయణఖేడ్, పటాన్చెరు నియోజక వర్గాలలో అగ్రిమెంట్ స్టేజీలో ఉన్నట్లు తెలిపారు.

## అత్యంత వైభవంగా నవకుండాత్మక సుదర్శన నర్సింహయయాగం,,,,

1.... ఈ కార్యక్రమం కోసం పెద్ద ఎత్తున చల్వ పందిరి వేసి 9 యాగ కుండాలను కట్టించి స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని పూలతో అలంకరించి అనుష్ఠానం చేశారు ఉదయం 9 గంటలకు వందల జంటలు యాగ కుండాలపై కూర్చొని రుత్వికులు వేద ఘోష మరియు నరసింహ మంత్రోచ్ఛారణ ఉచ్ఛరిస్తూ యాగాలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు.మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు ప్రత్యేక ఆహ్వానితులుగా స్వామివారికి పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు పొందారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు రామాయంపేట పట్టణ మండల కాంగ్రెస్ నాయకులు రుత్వికులు ఆలయ ధర్మకర్త పూజా నిర్వాహకుడు, వెంకటరమణాచారి మాజీ రామాయంపేట కౌన్సిలర్లు భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## రోడ్డు భద్రత.. ప్రతి ఒక్కరి బాధ్యత

1..... క్షణం అసహనం జీవితాంతం విషాదం మిగిలిస్తుంది. ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నిబంధనలను స్వచ్ఛందంగా పాటించినప్పుడే ప్రమాద రహిత సమాజం సాధ్యమవుతుందని నర్సాపూర్ సీఐ జాన్ రెడ్డి పేర్కొన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా సోమవారం మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో గ్రామస్తులకు, వాహనదారులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు.. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీటు బెల్ట్ ధరించడం వల్ల ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చని సూచించారు. మత్తులో వాహనం నడపడం వల్ల మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను ఇబ్బందులకు గురి చేసిన వారవుతారని అన్నారు. ఐదు నిమిషాలు ఆలస్యంగా వెళ్లినా పర్వాలేదు కానీ, అతివేగంతో ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని కోరారు. ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని స్పష్టంగా చెప్పారు. డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్‌ఫోన్ వాడటం వల్ల ఏకాగ్రత దెబ్బతిని ప్రమాదాలు సంభవిస్తాయన్నారు . ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ అశోక్ గౌడ్, పోలీస్ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి నిర్వహించిన కల్హేర్ మండల యువకులు..

**కల్హేర్. 12. జనవరి ప్రజా జ్యోతి**



సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ మండలం. పరిసరాల గ్రామాలలో మరియు రాపర్తిలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు. గ్రామస్థులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ.. భారతదేశ సమాజానికి వివేకానందుడు చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్,జైపాల్. మాట్లాడుతూ ప్రపంచ యువత సాధించలేనిది ఏదీ లేదని కేవలం దిశ ఉద్దేశం సహాయం చేసి అవకాశం ప్రతి ఒక్క మానవునిపై సదాభిప్రాయం భిన్నత్వంలో ఏకత్వం కలిగి ఉండడం వలన కచ్చితంగా సాధన సాధించగలుగుతామని తెలిపారు.యువకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రత్యేక రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు తప్పనిసరి

**- మండల వ్యవసాయ అధికారి లావణ్య.**



శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 12:

శివ్వంపేట మండలంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు కీలకమైన ప్రత్యేక రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియ కొనసాగుతున్నట్లు మండల వ్యవసాయ అధికారిణి ఎన్. లావణ్య తెలిపారు.భూమి కలిగి ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా ఈ ప్రత్యేక రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యకు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. ఈ నమోదు కోసం రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు నంబరు, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ ఫోన్ నంబరు వివరాలను వ్యవసాయ శాఖ వ్యవసాయ విస్తరణాధికారులకు అందజేయాలని సూచించారు. అవసరమైన వివరాలు అందించిన రైతులకు 11 అంకెలతో కూడిన ప్రత్యేక రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య జారీ చేయబడుతుందని ఆమె తెలిపారు.ఈ విశిష్ట సంఖ్య కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ సమ్మాన్ నిధి,ఫసల్ బీమా యోజన,రాష్ట్రీయ కిసాన్ వికాస్ యోజన వంటి కీలక సంక్షేమ పథకాల అమలుకు తప్పనిసరిగా అవసరమని స్పష్టం చేశారు.కావున శివ్వంపేట మండలంలోని రైతులందరూ ఆలస్యం చేయకుండా అవసరమైన పత్రాలతో వ్యవసాయశాఖ ఏ ఈ ఓ లను సంప్రదించి ప్రత్యేక రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందాలని మండల వ్యవసాయ శాఖ విజ్ఞప్తి చేసింది,

## కోడిపందేలు, పేకాడితే చర్యలు.

**- సిఐ సుమన్ కుమార్**



కొండాపూర్ ప్రజాజ్యోతి

మండల పరిధిలో కోడిపందేలు,పేకాడితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ సుమన్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరిం చారు. అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా పెడుతున్నామన్నారు. మండల పరిధిలో వాహన తనిఖీలు, గస్తీ ముమ్మరం చే సినట్లు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాల సమాచారం తెలిస్తే స్థానిక ఠాణాల్లో లేదా డయల్ 100కు తెలియజేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు, వివరాలు గోప్యంగా ఉంచు తామన్నారు. శాంతిభద్రతల రక్షణకు ప్రజల సహకారం అవసరమని, చట్ట విరుద్ధ కార్యకలా పాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## సనాతన ధర్మాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు స్వామి వివేకానంద

**- వక్త జె.సంఘమేశ్వర్**

**- ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు**

కొల్చారం (ప్రజాజ్యోతి) జనవరి 12:

యువతకు దిశానిర్దేశం చేసిన మహానుభావుడు, భారత యువశక్తికి ఆత్మ విశ్వాసం నింపిన స్వామి వివేకానందుడి ఆశయం కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని నాయకులు జూలకంటి సంఘ మేశ్వర్ స్పష్టం చేశారు. సోమవారం స్వామి జయంతి ని పురస్కరించుకొని కొల్చారం మండల కేంద్రంలో సంఘమిత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించ గా ముఖ్య అతిథిగా సర్పంచ్



దేవన్న గారి శేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘ మేశ్వర్ మాట్లాడుతూ సమస్త యువతి యువకులకు లక్ష్యాన్ని చేరేవరకు స్వామి వివేకానంద బాటలో నడవాలని సూచిం చారు. స్వామి సందేశాన్ని ఆచరణలో పెట్టి, సమాజ అభివృద్ధికి, దేశ ప్రగతికి మీ శక్తిని వినియోగించాలని కోరారు. యువతే భవిష్యత్తు యువతే మార్పుశక్తి వివేకానందు డి ఆశయాలే మన మార్గదర్శకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ మిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బిట్ల అశోక్, ఉప సర్పంచ్ గోపి, వడ్ల ప్రభాకర్, చౌరిగారి చిన్నరాములు, వనమాల శ్రీధర్, చింతల కిష్టయ్య పాల్గొన్నారు. అలాగే సంఘమిత్ర సభ్యులు పాల్వంచ రాజేందర్, తమ్మలి సంతోష్, చౌరిగారి సాయి, చౌరిగారి సంతోష్, తమ్మలి నవీన్ కుమార్, దేవన్న గారి ప్రశాంత్, పాల్వంచ దుర్గాప్రసాద్ గౌడ్, పక్కిరి అనిల్, ఆశన్నగారి ప్రదీప్ తదితర యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ఐఎస్ఎఫ్2026 విజయవంతానికి సమన్వయమే కీలకం తెలంగాణ ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్

సంగారెడ్డి, జనవరి 12 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

ఈ నెల 18నుంచి 23వరకు సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం కొల్లూరులోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించనున్న సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ 2026ను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని తెలంగాణ ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్ సూచించారు. సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ 2026 ఏర్పాట్లలో భాగంగా సోమవారం తెలంగాణ ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సైన్స్ ఫెయిర్‌కు తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించేందుకు మొత్తం 22 కమిటీలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వసతి, భోజనం, రవాణా, భద్రత, పారిశుధ్యం, వైద్య సదుపాయాలు, విద్యుత్, తాగునీరు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి



సారించాలని సూచించారు. ప్రతి కమిటీకి కేటాయించిన బాధ్యతలను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రతిష్టకు ఈ సైన్స్ ఫెయిర్ మైలురాయిగా నిలవనున్నందున అధికారులు సమష్టిగా పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి,నోడల్ అధికారి లింబాజీ , ఎంఈఓ నాగేశ్వర్ నాయక్, విజయ్ కుమార్,వివిధ కమిటీల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతి ప్రజ్వలన చేసి కెపిఎల్ సీజన్-3 ని ప్రారంభించిన సర్పంచ్ సునిత మహిపాల్



**- క్రీడాకారులకు జెర్సీలు అందజేసి అభినందించిన సర్పంచ్**

**- సోమవారం సాయంత్రం 6గంటలకు మొదలైన కబడ్డీ పోటీలు**

అందోలు, జనవరి12, (ప్రజాజ్యోతి):

యువకులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న కేపీఎల్ సీజన్-3 సోమవారం సాయంత్రం లాంఛనంగా ప్రారంభమైంది. గ్రామ సర్పంచ్ తెనుగు సునీత మైపాల్ జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. స్వామి వివేకానంద జయంతి రోజున కెపిఎల్ సీజన్-3 ప్రారంభ వేడుకలు జరుగుతున్న సందర్భంగా సర్పంచ్ సునిత మహిపాల్ స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం క్రీడాకారులకు జెర్సీలు అందజేసారు. క్రీడాకారులతో కలిసి రిబ్బన్ కట్ చేసి కబడ్డీ క్రీడా ప్రాంగణంలోకి ప్రవేశించారు. పల్టాన్ టీం, చాలెంజర్స్ టీం



సభ్యులతో కరచాలనం చేస్తూ వారిని అభినందించారు.

**ఆటలో క్రీడా స్ఫూర్తి ప్రతిబింబించాలి: ప్రవీణ్ ముదిరాజ్**

కేపీఎల్ సీజన్-3 లో భాగంగా ఈరోజు జూనియర్ కబడ్డీ ప్రారంభించుకున్నాం. సీజన్ 3 లో భాగంగా జరుగుతున్న క్రీడల్లో వ్యక్తిగతంగా పాల్గొంటున్న క్రీడాకారులంతా క్రీడా స్ఫూర్తి ప్రతిబింబించేలా వ్యవహరించాలని సూచించారు. యావత్తు భారతదేశం ఆదర్శమూర్తిగా భావించే స్వామి వివేకానంద జయంతి రోజున మన గ్రామంలో కేపీఎల్ సీజన్-3 ను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. యువత ఆటల్లో రాణించడంతోపాటు వ్యక్తిత్వ వికాసంలో ఆ మహనీయుని అడుగుజాడల్లో నడుచుకుంటూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు భరోసా కొరకు రైతన్నల ఎదురుచూపు..





- పెట్టుబడి సాయం రైతులకు అందేనా?
- రైతు భరోస పై క్లారిటీ ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం.

కొండాపూర్ ప్రజా జ్యోతి

జనవరి మాసంలో రైతు అకౌంట్లో జమ అయ్యే రైతు భరోసా డబ్బులు సంక్రాంతి పండుగ దగ్గరకు వచ్చినా కూడా నేటి వరకు రైతు భరోసా పై రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. రైతులకు పెట్టుబడి సహాయం కింద అకౌంట్లో జమ చేసే డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం చలి చప్పుడు చేయకుండా ఉండడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతు భరోసా డబ్బులు అసలు రాష్ట్ర ప్రభుత్వం అకౌంట్లలో వేస్తుందా లేదా అని గ్రామాలలో రైతులు చర్చించుకుంటున్నారు. పెట్టుబడి సహాయం పై అధికారికంగా ప్రకటన రాకపోవడం పై కొంతమంది రైతులు పంటలు వేసు కోవడానికి వెన్నకంజ వేస్తున్నారు. కావున సంబంధిత మండల జిల్లా అధికారులు పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో అయ్యేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చేయాలని వివిధ గ్రామాల రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మండల వ్యవసాయ అధికారి గణేష్ వివరణ

రైతు పెట్టుబడి సహాయం కింద రైతు భరోసా డబ్బులు ఎప్పుడు పడతాయో చెప్పలేం. ప్రభుత్వం నుండి ఎలాంటి గైడ్లైన్స్ ఇప్పటివరకు రాలేవు. వచ్చిన తర్వాత ఏ ఈ ఓల ద్వారా గ్రామాలలో ఉన్న రైతులకు తెలియజేస్తాం.

# సింగీతంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

రాయికోడ్ జనవరి 12 (ప్రజాజ్యోతి)

సింగితం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈరోజు గ్రామ సర్పంచ్ శ్రీమతి శ్రీ ఖ.శ్రావణి నిరంజన్ ఆధ్వర్యంలో "ముగ్గుల పోటీలను" అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయికోడ్ ఎస్.ఐ శ్రీ చైతన్య కిరణ్ గారు,రాయికోడ్ ఊూ సారిక గారు హాజరయ్యారు. గ్రామంలోని మహిళలు వేసిన రంగురంగుల ముగ్గులను ఆయన పరిశీలించి, వారి ప్రతిభను మెచ్చుకున్నారు. పండుగ పూట ఇలాంటి పోటీలు నిర్వహించడం వల్ల మన సంస్కృతి, సంప్రదాయాలు భవిష్యత్ తరాలకు తెలుస్తాయని, మహిళల్లో ఉత్సాహం నింపుతాయని వారు పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ శ్రీమతి కె. శ్రావణి నిరంజన్ గారు మాట్లాడుతూ.. సంక్రాంతి సంబరాల్లో భాగంగా మహిళల కోసం ఈ పోటీలు ఏర్పాటు చేశామని,గ్రామస్తులందరూ ఇంత ఆనందంగా పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. న్యాయ నిర్ణేతలుగా ఊూ సారిక గార్ను,ఊూ తెలుగు ఉపాధ్యాయులు యాదయ్య గారు,ూజుూ అర్చన గారు, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ చారి గారు వ్యవహరించారు. విజేతలకు అందించే బహుమతులను, సర్పంచ్ గారు మరియు శ్రీమతి శ్రీ అశ్విని జగన్నాథ్ గారు



బహుకరించారు. కార్యక్రమం నిర్వహణంలో భాగంగా అంగన్వాడి టీచర్స్,ఆశవర్కర్లు,మరియు ఐకెపి సిబ్బంది, సహాయ సహకారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహేష్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ చారి, యువ నాయకులు ప్రశాంత్ పాటిల్, వార్డు సభ్యులు ప్రభాకర్ యాదమ్మ, ప్రశాంత్, గ్రామ పెద్దలు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కార్ శుభవార్త

జనవరి 12 (ప్రజాజ్యోతి)

సంక్రాంతి పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త ను అందించింది. ప్రభుత్వ ఉద్యోగుల కు 3.64 శాతం కరవు భత్యాన్ని (డీఏ) పెంచు తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పెరిగిన డీఏ 2024 జులై 1వ తేదీ నుంచి వర్తిస్తుంది. జనవరి నెల జీతంతో పాటు పెరిగిన డీఏను ప్రభుత్వం ఫిబ్రవరి 1న చెల్లించనుంది. 2023 జులై 1వ తేదీ నుంచి గత ఏడాది డిసెంబర్ 31 వరకు ఉన్న డీఏ బకాయిలను జీపీఎఫ్ ఖాతాలో జమ చేయనుంది.

రైతులకు గుడ్ న్యూస్

సంక్రాంతి వేళ తెలంగాణ ప్రభుత్వం రైతులకు కూడా శుభవార్తను అందించింది. సన్న వరిధాన్యానికి రూ.500చొప్పున బోనస్ నిధులను పౌరసరఫరాల శాఖ విడుదల చేసింది. వానాకాలం సీజన్లో సన్నరకం వడ్లు పండించిన రైతులకు కనీస మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తామని తెలంగాణప్రభుత్వం ఇదివరకే ప్రకటించింది . తాజాగా విడుదల చేసిన నిధులతో కలిపి ఈ సీజన్లో ప్రభుత్వం మొత్తం రూ.1,429 కోట్ల బోనస్ నిధులను విడుదల చేసింది. రైతులు ధాన్యం విక్రయించిన తర్వాత వారి వివరాలను నమోదు చేసుకుని, మద్దతు ధరతో పాటు బోనస్ మొత్తాన్ని నేరుగా వారి ఖాతాలో జమ చేస్తున్నారు.

## తల్లిదండ్రులను పట్టించుకోని ఉద్యోగుల జీతాల్లో 10 శాతం కోత: సీఎం రేవంత్ రెడ్డి

- కన్నవారిని పట్టించుకోకపోతే జీతంలో కోత
- ఆ మొత్తాన్ని నేరుగా వారి తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాల్లో జమ
- త్వరలో కొత్త చట్టం తీసుకురాబోతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటన
- వృద్ధులైన తల్లిదండ్రులు తమ పిల్లలపై చేసే ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించాలని ఆదేశం



జనవరి 12 (ప్రజాజ్యోతి)

తెలంగాణ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కన్న తల్లిదండ్రుల బాగోగులు చూడని ప్రభుత్వ ఉద్యోగులపై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించింది. అలాంటి ఉద్యోగుల జీతంలో 10 శాతం కోత విధించి, ఆ మొత్తాన్ని నేరుగా వారి తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసేలా త్వరలోనే ఒక ప్రత్యేక చట్టం తీసుకురాబోతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. వృద్ధులైన తల్లిదండ్రులు తమ పిల్లల పై చేసే ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించాలని ఆయన అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు దివ్యాంగులకు ఉచితంగా ఉపకరణాలు పంపిణీ చేసే కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ కీలక ప్రకటనలు చేశారు. ఈ సందర్భంగా రెట్రోఫిట్టెడ్ వాహనాలు, బ్యాటరీ ట్రైసైకిళ్లు, వీల్‌చైర్లు, ల్యాప్‌టాప్‌లు, వినికిడి పరికరాలు వంటివి పంపిణీ చేశారు. ఈ కొత్త పథకానికి ప్రభుత్వం రూ. 50 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. అలాగే, వయోవృద్ధుల కోసం 'ప్రణామ్' పేరుతో డేకేర్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రతి కార్పొరేషన్‌లో ఒక కో-ఆప్షన్ సభ్యుడి పదవిని ట్రాన్స్‌జెండర్లకు కేటాయిస్తామని సీఎం హామీ ఇచ్చారు. వారి సమస్యలను నేరుగా ప్రస్తావించేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని అన్నారు. దీనితో పాటు, 2026-27 బడ్జెట్‌లో రాష్ట్ర ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించే లక్ష్యంతో నూతన ఆరోగ్య విధానాన్ని ప్రవేశపెడతామని స్పష్టం చేశారు. దివ్యాంగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారు సమాజంలో ఆత్మగౌరవంతో బతికేలా మానవతా దృక్పథంతో పనిచేస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. వికలాంగుడైనప్పటికీ అత్యున్నత స్థాయికి ఎదిగిన మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి అందరికీ స్ఫూర్తిదాయకమని గుర్తుచేశారు. ప్రభుత్వం ఇప్పటికే దివ్యాంగుల వివాహాలకు రూ. 2 లక్షల ఆర్థిక సాయం అందిస్తోందని, విద్య, ఉద్యోగాల్లో ప్రత్యేక కోటా కల్పిస్తోందని వివరించారు.